
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 23 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 6



# పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

- రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డా.యోగితా రాణా
- మధిర నియోజకవర్గ పాఠశాలల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన విద్యాశాఖ కార్యదర్శి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక మధిర నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి పకడ్బందీ కార్యాచరణ చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి

మిగతా 2 లో...



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ఠ కార్యాచరణ అమలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- పట్టణాలలో ప్రధాన రోడ్ల గుంతలను పూడ్చి వేయాలి
- వైరాలో రోడ్డుపై సీవరేజ రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి
- పాఠశాలల వద్ద స్కూల్ జోన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు
- ప్రమాదాల నియంత్రణకు ఎన్.హెచ్. పై బ్లాక్ స్పాట్స్ గుర్తించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి
- 8వ జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ఠ కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 8వ జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో స్థానిక మున్సిపాలిటీలు బాధ్యతలు తీసుకొని రోడ్ల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి రోడ్ల గుంతలను పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు.రోడ్ల గుంతలు పూడ్చివేత నాణ్యతతో జరగాలని, సాంకేతిక విలువను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. కల్లూరు,వైరా,సతుపల్లి,మధిర,ఏదులాపురం మున్సిపాలిటీల పరిధిలో ప్రధాన రోడ్లపై ఉన్న గుంతలను గుర్తించి 15 రోజులలో వాటిని పూడ్చి వేయాలని కలెక్టర్ ఆదేశించారు.నేషనల్ హైవే 365బిబి ఖమ్మం నగరానికి బైపాస్ సెక్షన్ గా

మిగతా 2 లో...



# దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

- ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వీసీ,విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో మంత్రి తుమ్మల భేటీ
- ఆధునిక మౌళిక సదుపాయాలతో ప్రతిష్ఠాత్మక ప్రణాళిక
- సి ఎస్ ఆర్ నిధుల సమీకరణకు మంత్రి తుమ్మల కృషి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో అత్యాధునిక వసతులతో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం

మిగతా 2 లో...

# తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధికి పక్కా ప్రణాళిక

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- మధిర నియోజకవర్గం పరిధిలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 3 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధి
- డెమో ప్రాజెక్ట్ స్కూల్ ఎడ్యుకేషన్ పేరిట జాయింట్ బ్యాంకు ఖాతా ప్రారంభించాలి
- తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధికి పక్కా ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మధిర మండలం మహదేవపురం జెడ్పిహెచ్ఎస్,చింతకాని మండలం నాగులవంచ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలను

మిగతా 2 లో...



# పాఠశాలల్లో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై బుధవారం అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా

మిగతా 2 లో...



## తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధికి పక్కా ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి...)

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసిన పాఠశాలల హెడ్ మాస్టర్ లు వెంటనే పాఠశాల అభివృద్ధి నిర్వహణ కమిటీ పేరిట ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని, దీనికి లీడ్ బ్యాంకు మేనేజర్ అవసరమైన సహకారం అందించాలని అన్నారు.ఖమ్మం సమగ్ర శిక్ష ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ డెమో ప్రాజెక్ట్ స్కూల్ ఎడ్యుకేషన్ పేరిట కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారి ఉపయోగించే విధంగా జాయింట్ బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయాలని అన్నారు. నూతనంగా వచ్చిన 7 కోట్ల 18 లక్షల రూపాయలను డెమో ప్రాజెక్టు స్కూల్ ఎడ్యుకేషన్ జాయింట్ బ్యాంక్ అకౌంట్ లో జమ చేసేందుకు ప్లానింగ్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని కలెక్టర్ ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు.రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో ఉన్న తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లను సమగ్ర శిక్ష అభియాన్ ప్లానింగ్ కోఆర్డినేటర్, మండల విద్యా శాఖ అధికారులు సంబంధిత పాఠశాలల హెడ్ మాస్టర్ లు అక్టోబర్ నెలలో క్షేత్రస్థాయిలో పర్యటించి స్టడి చేయాలని అన్నారు.అక్టోబర్ 26 నాటికి మొదటి విడత క్రింద ప్రతి పాఠశాలకు 20 లక్షల రూపాయలు విడుదల చేయాలని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్ బనిగండ్లపాడులో అభివృద్ధి పనులకు అక్టోబర్ 25 న డిప్యూటీ సిఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసే విధంగా అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని కలెక్టర్ ఈఈ ను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో 44 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. పెండింగ్ పనులు పూర్తి చేసి ఎంబీ రికార్డులు వివరాలు నమోదు చేస్తే వెంటనే బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.44 పాఠశాలల్లో పనుల పురోగతి వివరాలను పాఠశాలల వారిగా రివ్యూ చేసి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అక్టోబర్ నెలాఖరు వరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో పాఠశాలకు నీరు సరఫరా లేని పక్షంలో సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ నుంచి కనెక్షన్ అందించాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల సకాలంలో పూర్తి కాని పక్షంలో సంబంధిత పాఠశాల సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారుల వేతనంలో కోత విధించడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్.రామకృష్ణ,ఎంపీడీఓలు,ఎం.ఈ.ఓ. లు, సంబంధిత పాఠశాలల హెడ్ మాస్టర్ లు,ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండలం ఎదులపురం మున్సిపాలిటీ పరిధి నాలుగవ డివిజన్ జలగం నగర్ లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన, భూతం రాజు కుటుంబ సభ్యులకు పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మరియు హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు. భూతం రాజు కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, అజ్మీర అశోక్ నాయక్, మెండే వెంకటేష్ యాదవ్ ఏదులాపురం మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ నాయకుడు బోయిన సాయి యాదవ్,నాలుగో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిన సంగయ్య, యశోదమ్మ, సామద్, నాగయ్య, అబ్దుల్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు

(మొదటి పేజీ తరువాయి...)

ఉంటుందని, ఖమ్మం బైపాస్ వద్ద మరమ్మత్తు పనులు చేపట్టాలని, అక్కడ రోడ్డు భద్రత ప్రమాణాల క్రింద రంబుల్ స్ట్రిప్స్, రేడియం స్టిక్కర్, స్పీడ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు.జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి అక్కడ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. నేషనల్ హైవే పై ఉన్న జంక్షన్ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఖమ్మం –కోదాడ, వరంగల్ జంక్షన్ పరిధిలో ఉన్న స్ట్రెచ్ ను ఆర్ అండ్ బీ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.వైరా లో ఒక అపార్ట్ మెంట్ రోడ్డుపై సివరేజి వదలడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురవు తున్నాయని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంబంధిత యాజమాన్యాలకు నోటీస్ జారీ చేయాలని, 15 రోజులలో అక్కడ యాజమాన్యం సొంత డబ్బులతో ఇంకుడు గుంత నిర్మించి, రోడ్డుపై సీవరేజి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మున్సిపల్, ఎన్.హెచ్, రెవెన్యూ, పోలీస్, ఆర్ అండ్ బీ అధికారులు సంయుక్తంగా అక్టోబర్ 24న బైపాస్ నుంచి కలెక్టరేట్ వరకు ఫీల్డ్ విజిట్ చేపట్టి తీసుకోవాల్సిన చర్యలపై అక్టోబర్ 29 నాటికి రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు.పట్టణ ప్రాంతాలలో పాఠశాలల వద్ద ఉన్న రోడ్లపై స్కూల్ జోన్, గో స్లో రేడియం స్టిక్కర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్లపై వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పాఠశాల గేట్ వద్ద వారి సిబ్బంది ఉంటూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేయాలని అన్నారు.నగరంలో ఉన్న బస్ బేలను ఆడిట్ చేసి పాదచారులకు ఉపయోగకరంగా తయారు చేయాలని అన్నారు. నగరంలో వాణిజ్య వ్యాపార సంస్థలను తనిఖీ చేసి అక్కడ ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతను వారికి అప్పగించాలని అన్నారు.ఏఐ సాంకేతికతను వాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన సంఘటనలు గుర్తించి వారికి చట్టం ప్రకారం జరిమానాలు విధించాలని, ట్రాఫిక్ నిబంధనలు, ఏఐ సాంకేతిక వినియోగం పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.జాతీయ రహదారులకు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లను బలోపేతం చేయడానికి అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో గోల్డెన్ అవర్ లో అవసరమైన చికిత్స వెంటనే అందించి మనుషుల ప్రాణాల సంరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు.నేషనల్ హైవే పై ఉన్న జంక్షన్ వద్ద హై మాస్ లైట్లు తప్పకుండా వెలగాలని, నగర ప్రాంతంలో ఎక్కడ డార్క్ స్పాట్ ఉండడానికి వీలు లేదని అన్నారు. రోడ్లపై ఎక్కడ భారీ వాహనాలు పార్కింగ్ చేయడానికి వీలు లేదని, దీనికి సంబంధించి లారీ డ్రైవర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ రవాణా అధికారిని ఆదేశించారు.దానవాయిగూడెం రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం కాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే స్టార్ట్ చేసి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.భారీ వాహనాల వల్ల జిల్లాలో 18 చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయని, వీటిలో మొదటి దశలో 5 రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.హిట్ అండ్ రన్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, జిల్లాలో 17 హిట్ అండ్ రన్ కేసులు జరిగాయని,బీమా ప్రకారం పరిహారం అందేలా చూడాలని, మన దగ్గర ఎక్కడ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు.పోలీసు కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఎన్.హెచ్. కనెక్టింగ్ రోడ్డు, టీ–జంక్షన్ వద్ద ఎన్.హెచ్. తరపున రంబుల్ స్ట్రిప్స్, ఆర్ అండ్ బి పంచాయతీ రోడ్ల పై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో పార్కింగ్ లేకుండా నూతన పాఠశాలలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వవద్దని అన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాల పార్కింగ్ స్పేస్ గుర్తించాలని లేని పక్షంలో భవిష్యత్తులో అనుమతుల రెన్యువల్ నిలిపివేయాలని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ నేషనల్ హైవే వద్ద జరిగిన ప్రమాదాల దృష్ట్యా బ్లాక్ స్పాట్స్ గుర్తించి వాటి సమీపంలో గల ఆసుపత్రులకు మ్యాచ్ చేయాలని, అక్కడ ట్రామా సెంటర్ ప్రాథమిక సేవలు అందేలా చూడాలని అన్నారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ★ వర్షాల అనంతరం నగర కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రోడ్లపై ఏర్పడిన 470 గుంతలను గుర్తించి ఇప్పటి వరకు 350 పూడ్చి వేత పూర్తి చేశామని అన్నారు. 6 ప్యాకేజి లలో టెండర్లు ఫైనల్ చేసి పనులు చేపట్టామని, కోల్డ్ మిక్స్ సాంకేతికతో తాత్కాలికంగా రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేశామని అన్నారు.నగరంలోని 16 కిలోమీటర్లు ప్రధాన రోడ్లలో నేషనల్ హైవే తరహాలో లైన్ మార్కింగ్ , జిబ్రా క్రాసింగ్ వేయడం జరుగుతుందని, దీనికి టెండర్లు పిలిచామని రెండు నెలల్లో ఈ పని పూర్తి చేస్తామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు, విద్యా సంస్థల సమీపంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఫుట్ పాత్ పై పాదచారులు ప్రయాణించేలా సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, నేషనల్ హై వే పిడి లు రామాంజనేయ రెడ్డి, దివ్య, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్టీఓ,పోలీసు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

(మొదటి పేజీ తరువాయి...)

సెక్రటేరియట్ లో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ ,విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో సమావేశమయ్యారు.యూనివర్సిటీ నిర్మాణ ప్రగతిపై చర్చించి,అవసరమైన సూచనలు చేశారు.ప్రపంచంలో రెండో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ,కొత్తగూడెం లో మంత్రి తుమ్మల మాట్లాడుతూ కొత్తగూడంలోని మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ విద్యా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.ఇది భారతదేశంలో తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కాగా, ప్రపంచంలో రెండోది మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.ప్రతిష్ఠాత్మక ఈ విద్యాసంస్థకు మాజీ ప్రధాని,ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం గౌరవప్రదమైన నిర్ణయం తీసుకున్నదని తెలిపారు.ఆధునిక సదుపాయాలు కలిగిన క్యాంపస్ కావాలి.మంత్రి తుమ్మల యూనివర్సిటీని అన్ని రకాల ఆధునిక మౌళిక సదుపాయాలతో,భవిష్యత్ తరాలకు అనుగుణంగా రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.విద్యార్థులు,అధ్యాపకులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా తరగతి గదులు,హాస్టళ్లు,గ్రంథాలయాలు,ప్రయోగశాలలు నిర్మించాలన్నారు. యూనివర్సిటీ భవన నిర్మాణ రూపకల్పనను దేశంలోని అగ్రశ్రేణి ఆర్కిటెక్ట్ ల ద్వారా రూపొందించి,అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన మోడల్ గా తీర్చిదిద్దాలని సూచించారు. పీహెచ్డీ కోర్సులు వచ్చే ఏడాది నుంచే ప్రస్తుతం ఉన్న మైనింగ్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ ,పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచే పీహెచ్ డి.కోర్సులు ప్రారంభించాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తో చర్చలు జరిపి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.ఈ యూనివర్సిటీ నుంచి భవిష్యత్ భూశాస్త్రవేత్తలు,ఖనిజ నిపుణులు,పర్యావరణ శాస్త్రవేత్తలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు.అని తుమ్మల విశ్వాసం వ్యక్తం చేశారు.సి ఎస్ ఆర్ నిధులతో ప్రాజెక్ట్ ముందుకు ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం ఎన్ ఎం డి సి ,సింగరేణి, కోల్ ఇండియా సంస్థల ప్రతినిధులతో ఇప్పటికే చర్చించినట్లు మంత్రి తెలిపారు. సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా యూనివర్సిటీకి నిధులు మంజూరు చేసేలా సమన్వయం జరుగుతోందన్నారు.వచ్చే వారంలో ముఖ్యమంత్రిని కలిసి యూనివర్సిటీ నిర్మాణ ప్రణాళిక,నిధుల అంశాలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు.అప్పటివరకు ఆర్కిటెక్ట్ డిజైన్ లు, ఖర్చు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.300 ఎకరాల్లో భవిష్యత్ శాస్త్రవేత్తల కేంద్రం కొత్తగూడంలో 300 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబోయే ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ,విద్యా–ఉపాధి రంగాల్లో నూతన దిశగా మారనుందని తుమ్మల అన్నారు.ఈ యూనివర్సిటీ తెలంగాణ విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది. ఇక్కడి నుంచి వేలాది మంది యువ శాస్త్రవేత్తలు తయారవుతారు. ఇది తెలంగాణకు గర్వకారణం అవుతుంది. అని మంత్రి అభిప్రాయపడ్డారు.తెలంగాణ విద్యా రంగంలో నూతన యుగానికి నాంది.ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనతో తెలంగాణ విద్యా రంగం కొత్త మైలురాయిని అధిగమిస్తుందని మంత్రి పేర్కొన్నారు.భూశాస్త్రం,పర్యావరణం, ఖనిజ సంపదల వినియోగం,వాతావరణ మార్పులపై పరిశోధనలో ఈ యూనివర్సిటీ ప్రముఖ కేంద్రంగా నిలుస్తుంది.మన భవిష్యత్ తరాలు ప్రకృతి వనరులను సంరక్షించేందుకు శాస్త్రీయ దృష్టికోణాన్ని అలవరుచుకుంటాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

డా.యోగితా రాణా అన్నారు.విద్యాశాఖ కార్యదర్శి,విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మధిర నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధి పై సమీక్షించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారిణి డా. పి. శ్రీజ తో కలిసి క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ, మధిర నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధి కి కార్యాచరణ చేయాలన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలన్నారు.ప్రాథమిక పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ లర్నింగ్ ల్యాబ్ ల ప్రారంభానికి చర్యలు చేపట్టాలన్నారు. అన్ని హైస్కూల్ లలో విద్యార్థుల నమోదు,రాబోయే విద్యార్థుల నమోదు దృష్టిలో పెట్టుకొని కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, కాంపౌండ్ వాల్,ఫర్నిచర్, ప్లే గ్రౌండ్ ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. స్టేట్ టీమ్ త్వరలో సందర్శించనున్నదని, అందరూ ప్రధానోపాధ్యాయులతో సమావేశమై, పాఠశాలల వారిగా ఏమేం అవసరాలో గుర్తించి తదనుగునంగా చర్యలు చేపట్టనున్నట్లు విద్యాశాఖ కార్యదర్శి తెలిపారు. పాఠశాలల సమగ్ర అభివృద్ధికి మంచి అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకొని, కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దాలన్నారు.ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కో–ఆర్డినేటర్ సిహెచ్.రామకృష్ణ,విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, మండల విద్యాశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ లో రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరుపున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటి ఇంటికి వెళ్లి డోర్ పోస్టర్లను అతికించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను,సంక్షేమ పథకాలను వివరించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని,నవీన్ యాదవ్ కి మీ విలువైన ఓటుతో ఆదరించాలని ఓటర్లను కోరారు.

# సిసిఐ కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెటింగ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీబాయి



**తల్లాడ, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ):** తల్లాడలోని కొత్తగూడెం రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెటింగ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీబాయి, వైరా మార్కెట్ చైర్మన్ గంగారావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ తో కలిసి ప్రారంభించారు. రైతులు తెచ్చిన పత్తిని తేమ శాతం మిషన్ ద్వారా పరిశీలించా రు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పత్తిని అమ్ముకొని రైతులు గిట్టుబాటు ధర పొందాలని కోరారు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు ప్రభుత్వ అనుమతులు లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్న దళారులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ జిల్లా మార్కెటింగ్ మేనేజర్ హలీం, వైస్ చైర్మన్ కాపా సుధాకర్ ఇంచార్జ్ సెక్రటరీ వాసాల వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి తాజుద్దీన్, ఏవో హసీనా, కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు కేవీ, రాయల రాము, గోవిందు శ్రీనివాసరావు, తూము వీరభద్రరావు, సూపర్వైజర్ విజయలక్ష్మి , రైతులు రేగళ్ల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# ఆంధ్రా నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లను సీజ్ చేసిన ఎస్సై

**తల్లాడ, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ):** ఆంధ్రా నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న 5 టిప్పర్లను తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో తనిఖీ చేసి సీజ్ చేశారు. బుధవారం తెల్లవారుజామున తల్లాడ మండలం లోని కేశవాపురం గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద తనిఖీ చేస్తుండగా ఆంధ్రా నుండి ఐదు టిప్పర్లు ఇసుక లారీలు వస్తున్నాయి. పరిశీలించిన ఎస్సై వెంకటకృష్ణ వాటిని తనిఖీ చేయగా ఆంధ్రా నుండి అక్రమంగా తరలిస్తున్నాయని వాటిని సీజ్ చేశారు. దొండపాటి పూర్ణయ్య అనే వ్యక్తి వీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇసుక విలువ 2.50 లక్షలు ఉంటుందని, కేసు నమోదు చేసి టిప్పర్లను కోర్టుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆంధ్రా నుండి తెలంగాణకు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ప్రముఖ జెన్ ట్రీ కంపెనికీ యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రముఖ ఐ.టి. రంగ సంస్థ జెన్ ట్రీ లాబ్స్ కు తమ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ నెలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు గాను బుధవారం ఆఫర్ లెటర్స్ అందుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కృత్రిమ మేధస్సు ప్రపంచ గతిని శాసించే స్థాయిలో ఉందని, ఐ.టి. రంగ నిపుణులకు మంచి ఆదరణ ఉందని అభిప్రాయ పడ్డారు. ఎంపికైన విద్యార్థులు నిరంతరం నైపుణ్యాభివృద్ధి చెందాలని సూచించారు.అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతున్న జెన్ ట్రీ ల్యాబ్స్ లో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం తమకు గర్వ కారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ఇంటర్న్ ఇంజనీర్ ఉద్యోగాలకు గాను నిర్వహించిన వివిధ దశల ఎంపికలలో జెన్ ట్రీ లాబ్స్ కు ఇద్దరు ఉద్యోగాలు సాధించారని, ఎంపికైన విద్యార్థులకు శిక్షణ అనంతరం 2.2 నుండి 3.6 లక్షలు వార్షిక ఆధాయంగా లభిస్తుందని తెలిపారు. క్వాల్ కామ్, డెల్, మోటోరోలా, ఇంటెల్, ఫోర్డ్ వంటి అంతర్జాతీయ సంస్థలకు క్లయింట్ గ ఉన్న జెన్ ట్రీ ల్యాబ్స్ కు తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం అటానమస్ గా తమకు తగిన గుర్తింపును తెచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన జెన్ ట్రీ ల్యాబ్స్ హెచ్.ఆర్. పి. నరేంద్ర తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు,టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే" పథకంలో భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వాల్మీకి వర్గాల వేస్ట్ పికర్స్ లెక్కింపు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన నమస్తే నేషనల్ యాక్షన్ ఫర్ మెకానిజడ్ శానిటేషన్ ఏకోసిస్టం పథకంలో భాగంగా,ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వేస్ట్ పికర్స్ లెక్కింపు, ప్రొఫైలింగ్ కార్యక్రమం ప్రారంభమైంది.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఖమ్మం నగరంలో అనధికారికంగా వ్యర్థాల సేకరణలో నిమగ్నమైన కార్మికులను గుర్తించి, ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే అధికారిక వ్యర్థ నిర్వహణ వ్యవస్థలో భాగస్వామ్యులుగా చేర్చడం.దీని ద్వారా గౌరవప్రదమైన,సురక్షితమైన జీవనోపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యం.అర్హులైన వర్గాలు ఈ పథకానికి అర్హులైనవారు.రాగ్ పికర్స్,వేస్ట్ కలెక్టర్లు,హెయిర్ కలెక్టర్లు,అనధికారిక వేస్ట్ పికర్లు,కలెక్టర్లు,వేస్ట్ కలెక్షన్ వాహన యజమానులు, డ్రైవర్ వేస్ట్ పికర్స్‌కు లభించే ముఖ్య ప్రయోజనాలు సామాజిక భద్రత,సంక్షేమం ఆరోగ్య బీమా ప్రతి అర్హత గల వ్యక్తికి రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజ్ లభిస్తుంది ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా సంక్షేమ పథకాలు వేస్ట్ పికర్స్‌ను వివిధ ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలతో అనుసంధానం చేసి,జీవన స్థాయిని మెరుగుపరచడం.వృత్తి,జీవనోపాధి మద్దతు అధికారిక గుర్తింపు ప్రతి వేస్ట్ పికర్‌కు డిజిటల్ ప్రొఫైలింగ్ ద్వారా అధికారిక గుర్తింపు కార్డు జారీ చేయబడుతుంది.వ్యర్థ నిర్వహణలో భాగస్వామ్యం వేస్ట్ పికర్స్‌ను మెటీరియల్ రికవరీ ఫెసిలిటీస్,డ్రై వేస్ట్ కలెక్షన్ సెంటర్స్,వంటి అధికారిక వ్యవస్థలతో అనుసంధానం చేస్తారు.ఉద్యోగ భద్రత పథకం ద్వారా శిక్షణ, రక్షణ పరికరాలు ఉద్యోగ స్థిరత్వం కల్పించబడుతుంది.నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సహాయం,సబ్సిడీ రుణాలు,వాహనాలు లేదా శుభ్రత పరికరాలు కొనుగోలు చేయడానికి ఆర్థిక మద్దతు అందించబడుతుంది.జీవనోపాధి మార్గదర్శకత్వం స్వయం ఉపాధి ప్రాజెక్టులు అభివృద్ధి చేసుకునేందుకు కౌన్సెలింగ్ మరియు శిక్షణా మద్దతు లభిస్తుంది.ప్రభావం ఈ పథకం ద్వారా ఖమ్మం నగరంలోని వేస్ట్ పికర్స్‌కు సామాజిక గౌరవం,ఆరోగ్య రక్షణ,ఆర్థిక స్థిరత్వం,స్వాభిమాన జీవనంలభించన జీవనం లభించునున్నది.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ విజ్ఞప్తి అన్ని అర్హులైన వేస్ట్ పికర్స్ తమ పేర్లు తక్షణమే నమోదు చేసుకోవాలని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ విజ్ఞప్తి చేస్తున్నది.ప్రతి వార్డు స్థాయిలో అధికారులు లెక్కింపు కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించనున్నారు.

# మండల క్రీడల ఛాంపియన్ బాణాపురం ప్రభుత్వ పాఠశాల

- బహుమతుల ప్రధానోత్సవం
- ముఖ్య అతిథిగా ముదిగొండ సబ్ ఇన్స్పెక్టర్ హరిత



**ముదిగొండ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి ):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ముదిగొండ 2025–26 మండల స్థాయి క్రీడా పోటీలు స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ క్రీడల్లో 14 పాఠశాలకు చెందిన క్రీడా జట్లు పాల్గొనడం జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ బాణాపురం పాఠశాల విద్యార్థులు కబడ్డీ, ఖో –ఖో, వాలీబాల్ క్రీడల్లో పాల్గొని అత్యంత ప్రతిభ చూపి 08 విభాగాల్లో పతకాలు సాధించి ముదిగొండ మండల క్రీడల ఓవరాల్ ఛాంపియన్ గా నిలవడం జరిగింది. సినియర్ గర్ల్స ఖో –ఖో – విన్నర్ సీనియర్ గర్ల్స వాలీబాల్ – విన్నర్ జూనియర్ గర్ల్స ఖో –ఖో – రన్నర్ జూనియర్ గర్ల్స వాలీబాల్ – విన్నర్ జూనియర్ బాయ్స్ ఖో –ఖో – రన్నర్ జూనియర్ బాయ్స్ వాలీబాల్ – విన్నర్ సీనియర్ బాయ్స్ ఖో –ఖో – విన్నర్ సీనియర్ బాయ్స్ వాలీబాల్ – రన్నర్ సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముదిగొండ సబ్ ఇన్స్పెక్టర్ హరిత చీఫ్ గెస్ట్ గా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడలకు కన్వీనర్ వెంకటరామిరెడ్డి, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ (పి. డి ) మరియు మండల పీ.డీలు పాల్గొనడం జరిగింది.నిత్య సాధన, ఉత్తమ క్రీడా శిక్షణ మరియు క్రమ శిక్షణ తో 2018 నుండి నేటి వరకు క్రీడా పోటీల్లో తమ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు, ప్రతి సంవత్సరం చాంపియన్లుగా నిలుస్తున్నారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల స్థాయి క్రీడా పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్లుగా నిలిచిన సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి , ఫిజికల్ డైరెక్టర్ వి. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి విజయాలు సాధించి పాఠశాలకు మరియు గ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని వారు విద్యార్థులను ఆకాంక్షించారు.

# దోమ కాటు వలన వచ్చే బోదకాలు వ్యాధి పై అవగాహన

- మండల వైద్యాధికారి అంకం అరుణాదేవి

**ముదిగొండ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి ):** ముదిగొండ ప్రజలకు దోమ కాటు ద్వారా వచ్చే బోధకాలు వ్యాధి పై ఆరోగ్య అవగాహనా కల్పించడం ఎంతో అవసరమాని మండల వైద్యాధికారి అంకం అరుణాదేవి అన్నారు.ఫైలేరియా బోధకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు.వైద్యాధికారి ఆధ్వర్యంలో ముదిగొండ మండలం గోకినేపల్లి లో బోధకాలు పైలరియా వ్యాది నిర్ధారణ పరీక్షలు రాపిడ్ టెస్ట్ కిట్ స్ట్రిప్ వ్యాధి నిర్ధారణ పరీక్ష్యలు నిర్వహించారు.ఈ పరీక్ష్యలు ప్రభుత్వము వారి ఆదేశానుసారం గుర్తించబడిన ఇండ్ల లో మాత్రమే ఈ పరీక్ష్యలు నిర్వహించిన తరువాత వ్యాధి నిర్ధారణ అయినట్లుయితే వారికీ చికిత్స అందించబడును తెలిపారు.మొత్తం 105 మందికి రాపిడ్ పరీక్ష్యలు చేశారు అని తెలిపారు ఈ కార్యక్రమం లో ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సి యచ్ ఓ మధుసూదణరావు, సూపర్ వైజర్ లు లత, పద్మావతి, యమ్ యల్ యచ్ పి లు ప్రవీణ్, దేవేందర్, డబ్ల్యూ యచ్ ఓ మనిటర్ ఝాన్సీ, ఏ యన్ యమ్ మమత కుమారి ఆశాలు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల సంరక్షణలో పోలీసులు పాత్ర కీలకం

- లయన్స్ ఫాస్ట్ గవర్నర్
- డాక్టర్ కాపా మురళీ కృష్ణ



**వైరా, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ):** శాంతి భద్రత సంరక్షణలో పోలీసులు పాత్ర కీలకమని పోలీసుల సేవలు మరువలేనివని లయన్స్ క్లబ్ ఫాస్ట్ జిల్లా గవర్నర్, లయన్స్ కంటి హాస్పి టల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ అన్నారు. వైరా లయన్స్ క్లబ్, గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి రాజకీయ పార్టీ నాయకులు లయన్స్ క్లబ్ సభ్యులు యువత మరియు పోలీస్ సిబ్బంది జర్నలిస్టులు తో కలిసి పోలీస్ స్టేషన్ నుంచి రింగ్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ కాప మురళీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ విపత్కర సమయంలో మొట్టమొదటిగా స్పందించేది పోలీసులు మాత్రమేనని పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని అన్న పోలీసుల సహకారం మరువలేనిదని ప్రతి పౌరుడు పోలీసుల గొప్పతనం తెలుసుకోవాలని అన్నారు. పోలీసులు ప్రతి రోజు వారి కుటుంబ సమయాన్ని త్యాగం చేస్తూ మనకోసం విధులు నిర్వహిస్తున్నారని వారి పట్ల మనం నిరంతరం గౌరవభావంతో ఉండాలని అన్నారు పోలీసు అమరవీరుల కుటుంబాలకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. 1959 అక్టోబర్ 21వ తేదీన లడక్ ప్రాంతంలో సరిహద్దు కాపాడటంలో పదిమంది సీఆర్పీఎఫ్ సిబ్బంది వీరోచితంగా పోరాడి మరణించారని విధుల్లో మరణించిన త్యాగాలకు చిహ్నంగామనం ఈరోజు పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. అమరవీరులకు జోహార్లు అంటూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు, కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ, వైరా క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, ఎస్సై రామారావు, రెండవ ఎస్సై పవన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్ తెలంగాణ రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు పమ్మి అశోక్ కట్ల సంతోష్ లయన్స్ సభ్యులు ముళ్ళపాటి సీతారాములు చింతలపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక నగరంలోని బైపాస్ రోడ్డు సమీపంలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వద్ద ధాన్యం లారీలు రహదారి ఇరువైపులా నిలపడంతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడి స్కూల్ బస్సులు,ఆటోలు,పాదచారులు, ద్విచక్ర వాహనాలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు నియంత్రణ చర్యలు చెపట్టారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. లారీల వల్ల వాహనాలు కదలలేని పరిస్థితి నెలకొందని పలువురు ఫిర్యాదు చేయడంతో లారీలను రోడ్లపై పెట్టకుండా చర్యలు తీసుకున్నారు.

## సింగరేణి జే.వి.ఆర్ గనిని సందర్శించిన పర్యావరణ, అటవీ శాఖ సభ్యులు



**సత్తుపల్లి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):** పట్టణ పరిధిలోని జలగం వెంగళరావు,కిష్టారం సింగరేణి ఉపరితల గనులను పర్యా వరణ,అటవీ శాఖల సభ్యులు ప్రొఫెసర్ ఆర్.ఎం బట్టచార్జీ(ఎం.ఓ.ఈ.ఎఫ్, సీ.సీ) సింగరేణి పర్యావరణ జనరల్ మేనేజర్ సైదులు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు తో కలిసి సందర్శించారు. ఏర్పాటుచేసిన సమావేశం లో జే.వి.యర్ ఉపరితల గని అధికారులకు పలు సూచనలు సలహాలు అం దించారు.గని నిర్వహణలో కాలుష్య నివారణకు మొక్కల పెంపకం, బొ గ్గు దుమారం లేవకుండా నీళ్లను వెదజల్లడం వంటి చర్యలను పర్యావరణ అధికా రి ప్రశంసిస్తూ సంతృప్తిని వ్యక్తం చేశారు.రాబోవు రోజుల్లో కాలుష్యాన్ని నివారించి గని పరిసర ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు.గని పరిశీలనలో బట్టచార్జీ తో పాటు జే.వి.ఆర్ గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, ఎస్.ఓ.టు.జి.ఎం కోటిరెడ్డి,ఎస్.ఓ.యం రాజేశ్వరరావు, కళ్యాణ్ రామ్, ఎన్విరాన్మెంట్ కార్పొరేట్ రవికిరణ్,పి.సత్యనారాయణ ఉన్నారు.

## పూర్తయిన గ్రీన్ ఫీల్డ్

- త్వరలో పరుగులు పెట్టనున్న వాహనాలు



**వేంసూర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ):** ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం దాదాపుగా పూర్తయింది ఖమ్మం నుంచి రాజమండ్రి వరకు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి ఈ పనులు దాదాపుగా పూర్తయ్యాయి ఈ రోడ్డు వేంసూరు గుండా వెళుతుంది ఇది రోడ్డు రెండు రాష్ట్రాల్లో కలుపుతుంది కాబట్టి వాహనదారులు ఆశతో ఎదురుచూస్తున్నారు. తక్కువ సమయంలో హైదరాబాదు నుండి వైజాగ్ వరకు చేరుకోవచ్చు వేంసూరు లో ఈ పనులు దాదాపుగా పూర్తయినాయి టోల్ ప్లాజా పనులు కొంచెం పెండింగ్లో ఉన్నాయి ఇది పూర్తయితే వాహనాలు పరుగులు పెడు తూ చాలా రద్దీగా ఉండే అవకాశం ఉంది వేంసూరు పరిసర ప్రాంతాల్లో కూ డా అభివృద్ధి జరిగే అవకాశం కూడా ఉంది ఇప్పటికే ఈ రోడ్డు వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా భూమి రేట్లు పెరిగాయి ఈ రోడ్డు పూర్తవడానికి మండల ప్రజలు కూడా చాలా ఆశ తో ఎదురుచూస్తున్నారు.

## నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమిస్తాం

- రాజ్యాంగ స్ఫూర్తికి అంత్యంత ప్రమాదకరం మోడీ
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ





**ముదిగొండ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి):** జాతీయ నూతన విద్యా విధానం రద్దుకై విద్యార్థులు ఉద్యమించాలని, ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ప్రభుత్వం డిమాండ్ చేశారు.స్థానిక ముదిగొండ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు ఉదయ అధ్యక్షతననా జరిగిన సమావేశంలో ఇటికాల రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు.యూనివర్శిటిలను మూడు నాలుగు రకాలుగా విభజన చేసి విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్ కాషాయికరణ చేస్తుందని వారు అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని వారు ఆరోపించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేద వారికి ఉచిత విద్యా లేనట్టేనని అయన పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను, డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముస్కర్లకు తోత్తగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్వార్గ్, వీర సావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశ చరిత్రను, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందని అన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నది అయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల మేర మండల కార్యదర్శి గోపీచంద్ సంజీవ్ ఆంజనేయులు వంశీ మనోజ్ అభిరామ్ తేజశ్రీ ప్రశాంతి దనూషా వర్ష ఇందు పల్లవి నవ్య తదితరులు పాల్గొన్నారు అనంతరం ఏఐఎస్ఎఫ్ మండల నూతన సమితి 21 మందితో ఎన్నిక జరిగింది.

## సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారభించిన ఎమ్మెల్యేలు కోరం కనకయ్య,మాలోత్ రాందాస్ నాయక్

- వైరా, ఇల్లందు నియోజకవర్గాల ప్రజలు ఈ CCI కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కారేపల్లి, అక్టోబర్ 22, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం కారేపల్లి లోని శ్రీ లక్ష్మీ ప్రియ జిన్నింగ్ మిల్ నందు సహచర వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి బుధవారంCCI ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు మేలు జరిగే విధంగా రైతులను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం పాటుపడుతుంది ఈ రోజు నుంచి ఇల్లెందు మార్కెట్ పరిధిలో గల రైతులందరూ కారేపల్లి జిన్నింగ్ మిల్లు ఏర్పాటు చేసిన పత్తి కొలుకోలు కేంద్రంలోని పత్తి అమ్ముకొని దళారుల నుంచి రక్షించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,వ్యవసాయ శాఖ AD కరుణ శ్రీ ,మార్కెట్ 3 గ్రెడ్ సెక్రెటరి నరేష్,మార్కెట్ సూపర్వైజర్ శ్రీనివాస్,జిన్నింగ్ మిల్ మాజమాని కోటయ్య, సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్,రాష్ట మాహిళ నాయకురాలు పగడాల మంజుల,సొసైటి డైరెక్టర్స్ అడగోడ అయిలయ్య,డేగల ఉపేందర్, సపవత్ నాగులు, అడపా పుల్లారావు నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ జన్మదిన వేడుకలు



**మధిర ప్రజా జ్యోతి** మధిర పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏఎంసి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి అద్దంకి రవి కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మధిర మండల, పట్టణ వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# రిటైర్మెంట్ డబ్బులు రాక మనోవేదనతో మృతి చెందిన వారికి నివాళి



**సత్తుపల్లి అక్టోబర్22(ప్రజా జ్యోతి )** ఉద్యోగ విరమణ చేసినప్పటికీ ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక ప్రయోజనాలు అందక, బలవన్మరణం చెందిన విశ్రాంత ఉద్యోగులకు నివాళి అర్పించారు. బుధవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో కొవ్వత్తులు వెలిగించి, మరణించిన వారి కుటుంబాలకు తమ సంతాపాన్ని తెలియచేసారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష,కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విశ్రాంత ఉద్యోగులకు బకాయిలు చెల్లించక పోవడంతో,విశ్రాంత ఉద్యోగులు మనోవేదనకు గురౌతున్నారని అన్నారు.ఈ కారణంగా ఏళ్ళ తరబడి అవసరాలకు డబ్బులు అందక,అనారోగ్యాలకు గురౌతున్న వారు,ఇళ్ళు వదిలి వెళుతున్న వారు,బలవన్మరణాలకు పాల్పడుతున్నవారు ఎంతోమంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం లోని21 చట్టం ప్రకారం ప్రతి వ్యక్తి జీవించే హక్కు కలిగి ఉన్నారని తెలిపారు.న్యాయస్థానాలు అనేక పర్యాయాలు విశ్రాంత ఉద్యోగులకు వెంటనే వారి ఆర్థిక ప్రయోజనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తూ తీర్పులు ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో కోర్టు తీర్పులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావులతో పాటు సంఘ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, డి.కృష్ణయ్య, బి.దాసు,నర్సయ్య,సాంబశివరెడ్డి,మల్లికార్జునరావు, జి.కృష్ణయ్య, ఎం.అప్పారావు,ఆంజనేయశాస్త్రి,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రహిత సమాజం కోసం చిత్త శుద్ధితో పనిచేయాలి

- **పీహెచ్ సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డాక్టర్ వరికూటి సుబ్బారావు**





**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలో పీహెచ్ సీ దెందుకూరును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున జిల్లా క్షయనివారణ ప్రోగ్రాం అధికారి కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలతో క్షయనివారణలో ఉత్తమ వైద్యుడుగా గుర్తింపు పొందిన డాక్టర్ వరికూటి సుబ్బారావు ఈరోజు ఆకస్మికంగా పీహెచ్ సీ ని తనిఖీ చేసి సిబ్బంది హాజరు వివరాలు, ఫేస్ అటెండెన్స్ గురించి రికార్డ్స్ పరిశీలించి పారా మెడికల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం టీబీ కేసులు నమోదు తెమడ సేకరణ శాంపిల్, టీబీ ముక్త్ భారత్ పని టార్గెట్ ను సిబ్బందినీ అడిగి తెలుసుకొని టీబీ రహిత సమాజం కోసం ప్రతి పారా మెడికల్ సిబ్బంది సహృదయం తో పని చెయ్యాలి అనిప్రజలకు టీబీ గురించి అవగాహన పరిచి, మందులు సకాలంలో పేషెంట్ వేసుకోనే విధంగా డాట్ ప్రొవైడర్ సహకరించాలి అని తెలిపారు.అనంతరం టీబీ చిత్ర పటాల అవగాహన నిమిత్తం డాక్టర్ సుబ్బారావు, పారా మెడికల్ సిబ్బంది చేతులు మీదుగా ఆవిష్కరణ చేసి గ్రామాల్లో ప్రజలను టీబీ పై అప్రమత్తంగా ఉండే విధంగా చూడాలి అని తెలిపారు.అదే విధంగా దీర్ఘ కాలఒ అనారోగ్యంతో బాధ పడుతు విలువైన ఉచిత మందులు వాడుతున్న కొంతమంది పేషెంట్ కార్డులు తనిఖీచేసి ఆరోగ్య సూత్రాలు బోధించినారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పృథ్వీ రాజ్, డాక్టర్ చెరుకూరి దివ్య శృతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు టీబీ యూనిట్ మధిర ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీఫ్ టీబీ నోడల్ పర్సన్ లంకా కొండయ్య ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసరావు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి రీడింగ్ స్కిల్స్ పెరిగేలా నెల రోజుల పాటు ప్రతి విద్యార్థి చదవాలి

- **కార్యక్రమం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమలు**
- **ఒకటి నుంచి 5 వ తరగతి విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతి రోజు గంట సమయం కేటాయించాలి**
- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**

స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రతి విద్యార్థి చదవాలి.అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రతి విద్యార్థి రీడింగ్ స్కిల్స్ పెరిగేలా ప్రతి విద్యార్థి చదవాలి.కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ప్రతి విద్యార్థి చదవాలి.అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం భారీ ఎత్తున ఖర్చు చేస్తూ మౌళిక వసతులు,అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, మౌళిక వసతుల కల్పనతో పాటు విద్యా ప్రమాణాల పెంపుదల చాలా కీలకమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు.ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగపడుతుందని, మనకు బాగా చదవడం వస్తే గణితం సమస్యలు కూడా సులభంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ప్రతి విద్యార్థి చదవాలి.కార్యక్రమం ఉపాధ్యాయులపై భారం పడకుండా జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు.30 రోజుల పాటు ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు.ప్రతి విద్యార్థి చదవాలి. కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ఎటువంటి డేటా ఎంట్రీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో అక్షరాలు,పదాలు,వ్యాఖ్యలు అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు.ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ప్రతి విద్యార్థి చదవాలి.కార్యక్రమం విజయవంతంగా అమలు చేయవచ్చని, నెల రోజుల తర్వాత ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు.రాబోయే సోమవారం నుంచి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి విద్యార్థి చదవాలి.కార్యక్రమం ప్రారంభం కావాలని అన్నారు.బుధవారం విద్యార్థుల చదివే సామర్థ్యాలను యధావిధిగా యాప్ లో నమోదు చేయాలని, తప్పుడు వివరాలు ఎట్టి పరిస్థితుల్లో నమోదు చేయవద్దని అన్నారు.ప్రతి విద్యార్థి చదవాలి.కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు.పిల్లలకు ఫోనేటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని,కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ చింతకాని మండలంలో కొన్ని పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్రతి విద్యార్థి చదవాలి. కార్యక్రమం తీసుకుని మంచి ఫలితాలు సాధించామని,జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సోమవారం నుంచి అమలు చేయబోతున్నామని అన్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ప్రాథమిక తరగతి విద్యార్థులకు రీడింగ్ సెషన్ ఉండాలని అన్నారు.ప్రతి విద్యార్థి చదవాలి. కోర్సు సంబంధించి ప్రతిరోజు ఎంత నేర్పించాలి అనే అంశంపై షెడ్యూల్ అందిస్తామని దానిని తప్పకుండా అమలు చేయాలని అన్నారు.ప్రతి విద్యార్థి చదవాలి. సమర్థవంతంగా అమలు చేసేందుకు పాఠశాలలో 20 మంది పిల్లలను ఒక టీచర్ పర్యవేక్షించేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని అదనపు కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్,హెడ్ మాస్టర్లు, ఎం.ఈ.ఓ లు,సంబంధిత టీచర్లు,అధికారులు,పాల్గొన్నారు.

# ఉపాధి పనులు కల్పించాలి

- **ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి...**
- **వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు**

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని,ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కారుమంచి గురవయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ...కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వాలని,భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని,పెంచిన పెన్షన్ ఇవ్వాలని,రెండు లక్షల రుణమాఫీని ప్రతి రైతుకు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు బిజెపి ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నం చేస్తుందని,ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్ లో నిధులు తక్కువ కేటాయిస్తూ తూట్లు పొడుస్తూ ఉందని విమర్శించారు. కూలీల పొట్టకొట్టి,పారిశ్రామికవేత్తల జేబులు నింపడమే మోడీ లక్ష్యం అన్నారు. పేదలను,నిరుపేదలుగా చేసి బ్యాంక్ లకు రుణాలు ఎగగొట్టే వారిని పారిశ్రామిక వేత్తలుగా చేసేందుకు మోడీ,అమిత్ షా తీవ్ర కృషి చేస్తున్నారని విమర్శించారు. లౌకిక శక్తులు,దేశ వ్యాప్తంగా ఉన్న కార్మిక,కర్షక వర్గాలు ఏకమై మతోన్మాద బిజెపిని గద్దె దించాలన్నారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పొన్నెకంటి సంగయ్య,మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు,మండల నాయకులు కత్రం ఉపేందర్,పొన్నం భాస్కరరావు, మునిగంటి యాదగిరి, కొట్టే రామయ్య,జింక బాలరాజు,గుద్దటి నాగయ్య,గడ్డం రామారావు,గుర్రం చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# మరణించిన కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్ట్ సాయం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురంమున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఈ సాయం అందించారు.గత నెల సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 20 వరకు మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున సహాయం బుధవారం పంపిణీ చేశారు.జలగం నగర్, కేబిఆర్ నగర్, ఆర్టీసీ కాలనీ, పెద్దతండా, వరంగల్ క్రాస్ రోడ్, గుర్రాలపాడు, ఇందిరమ్మ కాలనీ, వెంకటగిరి,గుదిమళ్ల,తెల్దారుపల్లి, మద్దులపల్లి, బారుగూడెం, ఏదులాపురం, సూర్యనగర్, చిన్నతండా, సత్యనారాయణపురం, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో మొత్తం 37 కుటుంబాలు లబ్ధి పొందాయి.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగి వెంకటేశ్వరావు బంధువులు మర్లపాడులో ధర్నా

- తీవ్ర గాయాలతో హైదరాబాద్ హాస్పటల్ చికిత్స పొందుతున్న సదరు ఉద్యోగి



**వేంసూరు, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** దుద్దిపూడి గ్రామంలోని అవుట్సోర్సింగ్ ఉద్యోగి జంజునూరి వెంకటేశ్వరరావు గత కొద్ది రోజుల క్రితం విద్యుత్ షాక్ తో గాయపడిన విషయము తెలిసిందే. తీవ్ర గాయాలు పాలవడంతోనే అతని హైదరాబాద్ హాస్పిటల్ కి తరలించారు. సదరు ఉద్యోగి హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స జరుగుతుంది. సదరు ఉద్యోగి బంధువులు మర్లపాడు హైవే రోడ్డుపై ధర్నా చేశారు. వెంకటేశ్వరావు కరెంటు ట్రాన్సఫర్ వద్ద కరెంట్ పని చేస్తుండగా కావాలనే యల్ సి ఇచ్చారని బంధువులు ఆరోపణలు చేస్తున్నారు. సదరు ఉద్యోగి న్యాయం జరగాలని బంధువులు రోడ్డుపై బైఠాయించారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి : పుల్లయ్య



**పాలేరు ఆర్సి అక్టోబర్ 22 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో వరి కోతలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య గారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోత సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. రైతులతో విత్తన రకం, దిగుబడి ఎరువుల వాడకం మొదలగు అంశాల గురించి చర్చించారు. అనంతరం కూసుమంచి గ్రామంలోని ఎరువులు , పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. డీలర్లు అందరూ ఎరువులు పురుగుమందులు , విత్తన చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలని, లైసెన్స్ నందు పి.సీలు ఓ ఫామ్స్ ను పొందుపరచాలని సూచించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సందర్శించి , రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణాధికారులు నవీన్, రవీందర్, వంశీకృష్ణ ,సౌమ్య ,ప్రియాంక రైతులు పాల్గొన్నారు.

## మధిర ఏఎంసి పరిధిలో సిసిఐ ద్వారా త్వరలోనే పత్తి కొనుగోలు ప్రారంభం

- మధిర ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర, ప్రజాజ్యోతి:** మధిర ఏఎంసి పరిధిలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని అతి త్వరలోనే ప్రారంభిస్తామని మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు తెలియజేశారు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తుందని రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పెద్దపీట వేస్తుందని అన్నారు ఇది రైతు ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ పాత్రికేయ మిత్రులు రైతులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత వేధింపులకు గురి చేసి చావుకు కారణమైన వినయ్ కుమార్ ని జైలుకు పంపిన పోలీసులు



**రఘునాధపాలెం, ప్రజాజ్యోతి :** స్థానిక వి.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన బోడ శివకుమార్ తండ్రి చిన్న పోలీస్ స్టేషన్కు వచ్చి తన గ్రామానికి చెందిన ధరావత్ వినయ్ కుమార్ తండ్రి మోహన్ రావు తన భార్య సుశీల ను తన కోరిక తీర్చమని బెదిరించాడు. ఆమె తన కోరికను నెరవేర్చనందుకు మంగళవారం మధ్యాహ్నం ఒకటి గంటల సమయంలో ఆమెతో గొడవ పెట్టుకొని కొట్టి బెదిరించడు.అదేవిధంగా సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో తన వెంటికెళ్ళి తన కోరిక తీర్చకపోతే నిన్ను చంపేస్తానని లేకపోతే నీ అంతట నువ్వే చావమని బెదిరించగాగా ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయినదని ఫిర్యాదు రాగా ధరావత్ వినయ్ కుమార్ పై కేసు నమోదు చేసి బుధవారం అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి మెజిస్ట్రేట్ ఉత్తర్వుల ప్రకారంగా ఖమ్మం జిల్లా జైలుకు పంపనైనది.

## జర్నలిస్ట్ వెంకటకృష్ణ సేవలు చిరస్మరణీయం

- వెంకటకృష్ణ సంతాపంలో టి.జె.ఎఫ్ నేతలు




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** జర్నలిస్ట్ వెంకటకృష్ణారావు సేవలు చిరస్మరణీయమని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోవడం జర్నలిస్టులకు తీరని లోటని టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు అన్నారు. స్కై లైన్ దినపత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వెంకటకృష్ణ రావు గుండెపోటుతో మృతి చెందగా ఆయన మృతికి సంతాప సభను ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు లు మాట్లాడుతూ వెంకటకృష్ణ తన పాత్రికేయ జీవితంలో నిజాయితీ, నిబద్ధతతో సేవలందించారని, యూనియన్ బలోపేతానికి ఆయన పోరాటపటిమ, ఆయన చేసిన సేవలను కొనియాడారు.యూనియన్ చేపట్టిన ప్రతి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని యూనియన్ బలోపేతం కోసం జర్నలిస్టుల ఆకాంక్షను పెంపొందించేందుకు ముందుండి పోరాడిన జర్నలిస్టు వెంకటకృష్ణ అని కొనియాడారు. ఆరోగ్యం పట్ల ప్రతి జర్నలిస్ట్ జాగ్రత్తగా ఉండాలని,తమ కుటుంబం, పిల్లల చదువులపై తగిన దృష్టి సారించాలని పేర్కొన్నారు. తొలుత వెంకటకృష్ణ చిత్ర పటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఆర్ టి వి బ్యూరో చీఫ్ ఉదయ్,వనం నాగయ్య, టీఎస్ చక్రవర్తి,కలవకొలను హరీష్‌రాజు,మందుల ఉపేందర్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర కార్యదర్శి కె .అశోక్, నాయకులు సంతోష్, ఇస్పాంపల్లి వెంకటేశ్వర్లు,అప్పారావు, పి సి డబ్ల్యూ నరేష్,పానకాలరావు,తిరుపతిరావు,రోజా, ఉల్లోజు రమేష్, గణేష్, శంకర్, మంద వెంకటేశ్వర్లు, శ్రీధర్, శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, రోసి రెడ్డి, బాబు, ఉపేందర్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## కష్టంలో తోడుంటూ ఆత్మీయుడిలా మీ వెంట..

- కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్.



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** కొడవళ్ళ నాగమణి కుటుంబానికి చేయూతనిచ్చి మానవత్వం చాటుకున్నారు. ది :22-10-2025 బుధవారము ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన, కొడవళ్ళ నాగమణి క్యాన్సర్ కారణంగా ఇటీవల అకాల మరణం చెందారు. అట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా, వారి స్వగృహం కు వెళ్లి అరకుంట బియ్యం అందించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యున్మ చారి, సంగయ్య, శ్రీను, భద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అందజేత



**పాలేరు ఆర్సీ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి:** కూసుమంచిమండలంలోనికూసుమంచి ,మునిగేపల్లి,,నేలపట్ల, అగ్రహారం, గట్టు సింగారం, రాజుపేట, నాయకన్ గూడెం,పాలేరు, ఈశ్వర మాదారం, కేశవాపురం, బోడియ తండా, లాల్ సింగ్ తండా, గంగ బండ తండా,గైగోలపల్లి, పోచారం, ముత్యాల గూడెం,ధర్మ తండా, జీళ్ళచెర్వు,చేగోమ్మగ్రామాల్లో అనారోగ్య కారణాలతో మరణించిన41 కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా కింద 10,000/వేల రూపాయలు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈ సహాయం మానవతా మన్ననుకు మారుపేరుగా నిలుస్తుంది అని స్థానికులు తెలిపారు బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనన్న సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, నెలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్,మండల మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మంచి మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య,కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్, సర్పంచ్ చెన్నా మోహన్, నాయకులు పోటు. లెలిన్ , దామోదర్ రెడ్డి,బిక్షం, చాట్ల. పరశురాం,లక్ష్మణ్, రామారావు, అంతోటి వెంకన్న, కొండా మహిపాల్, బెల్లంకొండ కిరణ్, చెన్ను వెంకటరమణ, భూక్య. వెంకన్న భూక్య వీరు, లక్ష్మారెడ్డి, సురభి, కుమార్, ప్రభాకర్, అర్వపల్లి జనార్దన్ గౌడ్, ఉపేందర్ ,మల్సూర్, అయిత గాని నాగేశ్వరరావు మొక్క ఉపేందర్,సోషల్ మీడియా గోకినపల్లి గోపి, బోయిన సాయి వివిధ గ్రామాల ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.